కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 13, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## రైతులపై కాల్పులు జరిపిన ఘనత

# కాంగ్రెస్ పార్టీదే

- కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణ ప్రజలు రైతులు వ్యాపారస్తులు అంధకారంలోనే మగ్గారు
- విద్యుత్ కోతలు తెచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలా?
- కాంగ్రెస్ పాలకుల హయంలోనే రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగింది..
- కాంగ్రెస్ పాలకుల రైతు కష్టాల రోజులు మాకొద్దు..



కారేపల్లి, కెరటం న్యూస్

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉచిత విద్యుత్ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు ఎమ్మెల్యే రాములు నాయక్ ఈ సందర్భంగా నిరసనలు తెలిపారు. రైతుల 24 గంటల ఉచిత విద్యుత్ పై అవహేళన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ.. వైరా నియోజకవర్గ కారేపల్లి మండలంలో ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు రైతుల పట్ల, తెలంగాణ ప్రాంత ప్రజల పట్ల విద్యుత్ కోతలతో చూపించిన సుపరిపాలన ను తెలంగాణ ప్రాంత ప్రజలు ఇప్పటిప్పుడే మిగతా 2లో..



## బీఆర్ఎస్‌కు ఓటమి

# భయం పట్టుకుంది

- అందుకే రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం
- ట్రాన్స్‌కోకు ఇవ్వాల్సిన 60వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తల్లాడ మండలం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

2 లో

## అజయ్ నుంచి ఖాన్‌ను

# ఎవ్వరు వేరు చెయ్యలేరు

- అదే గల్లను.. బుడే గాళ్లను వెనకేసుకుని షో చేస్తున్నారు
- ముస్లిం మైనార్టీల సంక్షేమం పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- మాటలు చెప్పటం కాదు చేసే దమ్ము కావాలి
- ఖురేషి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం ముస్లిం మైనారిటీలు నాపై ఉన్న ప్రేమ, అభిమానం, నమ్మకంతో 10ఏళ్ల క్రితమే నన్ను అజయ్ ఖాన్‌గా మిగతా 2లో..




# రాష్ట్రంలో ఉచిత విద్యుత్ లేదు

- విద్యుత్ ముచ్చట వస్తే ప్రభుత్వానికి ఎందుకు చెమటలు పట్టాయి..
- లోడు ఛార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేసిందెరు?
- రేవంత్ రెడ్డి మాటలు అర్ధం కాకపోతే మళ్ళీ వీడియో చూడండి: జావేద్

2 లో

# బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది

- అందుకే రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం
- ట్రాన్స్‌కోకు ఇవ్వాల్సిన 60వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తల్లాడ మండలం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా



తల్లాడ, కెరటం న్యూస్

బీఆర్ఎస్ కు ఓటమి భయం పట్టుకుందని... ఆ భయంతోనే పీసీపీ చీఫ్ రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిర్వహించిన ధర్నాలో భాగంగా తల్లాడ మండలం మల్లారంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల, రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. వైయస్ సీఎం అయ్యాక తొలి సంతకం రైతుల ఉచిత విద్యుత్ ఫైల్ పైనే పెట్టారని, అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు కాగితాలకే తప్ప ఆచరణలో అమలు కావని విమర్శించారు. రైతులకు ఉచిత విద్యుత్ బకాయిల నిమిత్తం ట్రాన్స్ కో కు ఇవ్వాల్సిన 60 వేల కోట్ల రూపాయాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ నిధులు పక్కదారి మళ్లయానే ఆరోపణలు ఉన్నాయని దీనిపై విచారణ జరిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మానవతా రాయ్, కొందూరు సుధాకర్, రఘుపతి రెడ్డి, గోపి శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ లేదు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నానని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వానివి ప్రచార ఆర్భాటాలే తప్ప ఆచరణ మాత్రం శూన్యమని రాష్ట్రంలో ఎక్కడా ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ బలపడుతుందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ కాంగ్రెస్పై విషం చిమ్ముతున్నారని భయమెత్తారు. ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 24 గంటలు ఉచిత కరెంటు పేరుతో రైతులను మభ్యపెడుతూ బడా పారిశ్రామికవేత్తలకు ఉచితంగా కరెంటు సరాఫర చేస్తు వారి దగ్గర నుండి కమీషన్లు దండుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తానా సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా ఉచిత కరెంటు నిలిపివేస్తామని చెప్పలేదని ఆయన అన్నారు. జరిగేదంతా ప్రజలు చూస్తున్నారని ఏసీ,డీసీ చార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు సంస్థల నుండి తెలంగాణ రాష్ట్ర డిస్కంలు విద్యుత్ సరఫరా చేస్తుంటే వాటికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా 50వేల కోట్ల రూపాయల నష్టంలో నేడు విద్యుత్ డిస్కంలు పేరుకు పోయాయని ఆరోపించారు. ఈ నష్టమంత రాష్ట్ర ప్రజలపైనే మోపుతారు కదా డిస్కాంల నుండి ఉచిత విద్యుత్ ను బడా పారిశ్రామిక సంస్థలకు సరఫరా చేస్తున్న మాట వాస్తవం కాదా అని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వ అనే రద్దుకు నిరసనగా గాంధీభవన్లో సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్న నేపథ్యంలో బిజెపికి మచ్చ రాకూడదని బీఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ చెప్పిన విధంగా టిఆర్ఎస్ బిజెపికి బీటీమనే తేటతెల్లమవుతుందని విమర్శించారు. స్థానిక మంత్రి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని రోడ్డు మీదకు వచ్చి దిష్టిబొమ్మ దహనం చేస్తే తప్పు ఒప్పు అవుతుందా అని ఆరోపించారు. ఉచిత కరెంటు పేరుతో చేస్తున్న దిగాను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా బయటపెడుతుందని హెచ్చరించారు. మాకు ఏ మతతత్వ పార్టీతో సంబంధం లేదని చెప్పుకుంటున్న మంత్రి ఎంఐఎంతో, బిజెపితో తెరచాటు ఒప్పందాలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పై ఎంత విషయం చిమ్మితే అంత బలపడతామని ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తారని తెలిపారు. ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజాహుద్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ... వాస్తవాలను అవాస్తవాలుగా వక్రీకరించి మాట్లాడడమే టిఆర్ఎస్ నైజం అయిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాటల్లో ఉచిత విద్యుత్ అవసరం లేదు అనే మాటే లేదని స్పష్టం చేశారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలుమాని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని,కార్పొరేటర్లు దుద్ధుకూరి వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన భారతిచంద్రం, రఘునాథపాలెం మండల కన్వీనర్ భూక్యా బాలాజి నాయక్,నగర మైనారిటి అధ్యక్షులు %ాఖ% అబ్బాస్ భాయ్,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్,మైనారిటీ నాయకులు ముజాహిద్దీన్,అబ్దుల్ అహద్,రియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అజయ్ నుంచి ఖాన్‌ను ఎవ్వరు వేరు చెయ్యలేరు

(మొదటిపేజీ తరువాయి..)

తనను ముస్లింలు సొంతం చేసుకున్నారని, అజయ్ నుండి ఖాన్ ను వేరు చేయడం ఎవ్వరి వల్లకాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ మోమినాన్ లో జరిగిన ఖురేషి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో గడచిన 10 ఏళ్లలో నాతో ముస్లిం సోదరులకు ఉన్న అవినాభావ సంబంధం మీరు చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్నారు. ఖమ్మం నా ఇల్లు.. ఇక్కడ ప్రజలు నా కుటుంబ సభ్యులు అని అన్నారు. ఖమ్మంలో కొత్త బిచ్చగళ్లు తయారయ్యారని, టోపీలు పెట్టుకుని వచ్చి విష కౌగిలితో మిమ్మల్ని మోసం చేయడానికి పయనం అయ్యారని అన్నారు. కొందరు అడేగాళ్లు.. బుడె గళ్ళను వెంటేసుకుని నన్ను మీకు దూరం చేస్తామని సవాల్ చేస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా వారి ప్రయత్నం వృధా అని తెలుసుకుంటే మంచిదన్నారు.

మీరంతా నాపై చూపిస్తున్న ప్రేమ, అభిమానంకు నేనెప్పుడూ కృతజ్ఞుడను అని, మీ ఇంట్లో జరిగే ప్రతి కార్యక్రమంలో నేను



కూడా పాలుపంచుకుంటూ వస్తున్నా అని అన్నారు. ప్రతి పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుతం నుండి వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందించామని, ఆడపిల్ల పెళ్ళి జరిగిన ఇంట్లో నేనే స్వయంగా వచ్చి షాది ముభారక్ పథకం ద్వారా రూ.లక్ష చెక్కును అందజేసిన విషయం గుర్తు చేశారు. ఒకప్పుడు త్రాగునీటి కొసం ఎక్కడికో వెళ్ళి తెచ్చుకున్నారని కానీ నేడు ప్రతి ఇంటికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ముస్లిం మైనార్టీ సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలు మీకు వర్తించే విధంగా నిరంతరం పని చేస్తున్నానని చెప్పారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ దాదే అమృతమ్మ సతీష్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దనలకోట సురేష్, గౌస్, నాయకులు మెహబూబ్ అలీ, షరీఫ్, హఫీజ్, ఖురేషి సంఘం అధ్యక్షుడు అయుబ్, ఇంతియాజ్, చోటు, గయాజ్, మహిళ అధ్యక్షురాలు ఖాజాభీ, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, జాని తదితరులు ఉన్నారు.

# రైతులపై కాల్పుల ఘనత కాంగ్రెస్‌దే

(మొదటిపేజీ తరువాయి..)

మర్చిపోతున్నారు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సాధ్యంలో విద్యుత్ కోతలు లేకుండా సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల కడుపులు మండుతున్నాయి అనటానికి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిదర్శనమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు. నిరసన కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతులతో మాట్లాడుతూ పొలం భూమి తడిపేందుకు గంట కరెంటు సరిపోతుందా? రైతన్నలకు మేలు జరగాలంటే మూడు గంటల విద్యుత్ కావాలా? 24 గంటలు ఉచిత విద్యుత్ కావాలా ? 24 గంటల ఉచిత విద్యుత్ వద్దంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రైతన్న మీ స్పందన ఏమిటీ అంటూ రైతుల సమాధానం కోరాగా. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు అందిస్తున్న ఉచిత 24 గంటల విద్యుత్ పై అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతామంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దహనం చేసి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని రైతులు తమ ఆక్రోశాన్ని వెల్లబుచ్చారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్, రేవంత్ రెడ్డి డాం.. డాం.. అంటూ పెద్ద ఎత్తున రైతన్నలు నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులు, రైతు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద విద్యార్థి నాయకుల ఆందోళన

## బంద్ నేపథ్యంలో ఖమ్మంలో తీవ్ర ఉద్రిక్తత








**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర వ్యాప్త విద్యార్థి సంఘాల బంద్ నేపథ్యంలో ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బంద్ చేయాలని వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, నాయకుడు వీరేందర్ మరియు ఇతర విద్యార్థి సంఘాల నాయకులపై గుండాలతో దాడి చేసే ప్రయత్నం చేశారు. వెంటనే విషయం తెలిసిన సీపీఎం, డివైఎఫ్ ఐ వామపక్ష పార్టీల యువజన,ప్రజా సంఘాల నాయకులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై ప్రతి దాడి చేసి,ధ్వంసం చేసి ఖబడ్దార్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అంటూ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి, సిజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ప్రజా సంఘాల అధ్వర్యంలో అర్బన్ స్టేషన్‌కి భారీగా ర్యాలీ. ప్రభుత్వ అనుమతి లేకుండా,నిబంధనలు పాటించకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లి తండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులను వసూళ్లు చేస్తూ దోపిడీ చేస్తున ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ని సీజ్ చేయాలని రేపటి నుండి వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా కార్యాచరణకు సిద్దం అవుతున్న సంఘాల నేతలు.

**ఖమ్మంలో విద్యార్థి సంఘాల నాయకత్వంపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం దాడిని ఖండించండి: ఎస్ఎఫ్ఐ**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ లో భాగంగా బంద్ పాటిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాలు అనుమతులు లేకుండా నడుస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యాని బంద్ పాటించాలని అడిగితే బౌన్సర్లు పెట్టి విద్యార్థి సంఘాలు నాయకులపై దాడి చేయించారు. ఈ దాడిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఖండిస్తుంది. అనుమతులు లేకుండా పాఠశాల నడుపుతూ, లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ శాంతియుతంగా బంద్ చేస్తున్న విద్యార్థి నాయకులపై దాడి చేయించడాన్ని ఖండించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

**ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలి: డీవైఎఫ్ఐ**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నాయకుల పై ఖమ్మం నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం దాడి చేయడం హేయమైన చర్యని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ,పొన్నం మురళీలు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలబంద్‌కు పిలుపునిస్తే బంద్ ను లెక్కచేయకుండా పాఠశాల నడుపుతున్న యాజమాన్యంను అడిగేందుకు ప్రయత్నించిన వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నాయకులపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు.ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకటన తెలిపిన వారిలో డివైఎఫ్ఐ మండల నాయకులు తాటి వెంకటేశ్వర్లు,వట్టికోట నరేష్, సిరికొండ నగేష్,గుడిబోయిన అరవింద్, బోడపట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

**ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి..**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యూ మరియు ఇతర సంఘాలు రాష్ట్ర కమిటీలు బంద్ కార్యక్రమం పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను బందు చేయడానికి పోయిన విద్యార్థి సంగం నాయకుడు పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ మరియు ఇతర సంఘాల నాయకులపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం రౌడీలు గుండాలతోని కొట్టించడం దుర్మార్గమని స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రగశీల యువజన సంఘం పివైఎల్ డిమాండ్ చేస్తా ఉంది ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తదితరులు నిరసన కార్యక్రమం చేస్తూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను సీజ్ చేయాలి: డీవైఎఫ్ఐ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పట్టణంలో విద్యార్థి సంఘాల నాయకులపై ఢిల్లీ పబ్లిక్ యాజమాన్య గుండాల దాడి పోలీసుల అక్రమ అరెస్టులు దారుణమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్య గూండాలు మరియు పోలీసుల చర్యను నిరసిస్తూ మధిర తహసిల్దార్ సెంటర్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా సమ్మెలు, ధర్నాలు,నిరసనలు తెలుపుతున్న వారిపై దాడు చేయడం, అక్రమ అరెస్టులు మంచిది కాదన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుం డా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులను వసూళ్లు చేస్తూ దోపిడీ చేస్తున ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ని సీజ్ చేయాలని రేపటి నుండి వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీగా కార్యాచరణకు సిద్ధమంటూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ టౌన్ సహాయ కార్యదర్శి ఆనంద్, కిరణ్,గోపి, రాజేష్, ప్రసన్న, సురేష్,దినేష్,రవి,గణేష్ కుమార్‌లి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై దాడికి యాజమాన్యం ఖండన..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బుధవారం మధ్యాహ్నం 12:30 సమయంలో పీడీఎస్ యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిపిన దాడిని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండిస్తుంది. పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు 12/7/2003 రోజున బంద్‌కి పిలుపునివ్వడం జరిగింది ఈ బంద్‌ని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం స్కూలుకి బంద్‌ని పబ్లిక్ స్కూల్లో ప్రకటించడం జరిగింది ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆఫీస్ కార్యకలాపాలు జరుగుతుండగా పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు అని కూడా జరపకూడదని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సిబ్బందిని మరియు ఉద్యోగాల మీద దాడి చేసూవని కొడుతూ అక్కడ ఉన్నటువంటి ఫర్నిచర్ ధ్వంసం చేస్తూ మరియు బస్ అద్దాలు పగలగొట్టారు దానిని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తుంది.





# ఖమ్మం అన్ని రంగాల్లో రోల్ మోడలే: పువ్వాడ

- సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- నేటి వరకు మొత్తం 462 మందికి లైసెన్స్
- ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం అన్ని రంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తుందని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలలో ఒకటి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లాంటివి చేపట్టి రాష్ట్రంలోనే ఖమ్మంను ఆదర్శంగా తీసుకుంటున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఆరవ రోజు కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యాలయంలో భాగంగా ప్రమాదల నివారణ పై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం ఖమ్మంలో చేపట్టే అనేక కార్యక్రమాల పట్ల పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఖమ్మం వైపు చూసి అలాంటి కార్యక్రమాలు తమ నియోజకవర్గాల్లో అమలు జరపడానికి ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంకు పలువురు ఎమ్మెల్యేలు ఆకర్షితులై తమ నియోజకవర్గంలో కూడా ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు.

అయితే మనం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని అయ్యే ఖర్చు మీరే భరిస్తా అంటేనే అందుకు స్లాట్స్ ఇస్తామని చెప్పడం జరిగిందని, తాను స్వయంగా దాదాపు 10వేల మందికి సుమారు రూ.50 లక్షలు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రవాణా శాఖ కు చెల్లిస్తున్నామని వారికి చెప్పామన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి డ్రైవింగ్ రూల్స్ తెలిసి ఉండాలని లైసెన్స్ పొందడంలో అశ్రద్ధ వహించరాదని చెప్పారు. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రలను బుధవారం పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా పత్రలను పంపిణీ చేశారు. ఇటీవలే కాలంలో వాహనాలు విపరీతంగా పెరిగాయని, స్పీడ్ పెరిగిందని, వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య కూడా నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. నేడు 110 మందికి అందజేశామని, నేటి వరకు మొత్తం 462 మంది లైసెన్స్ పొందారన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కిషన్ రావు, జిల్లా మెంబర్ వల్లభనేని రామారావు, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, వరప్రసాద్, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, కృష్ణ, బత్తుల మురళి, పాలడుగు పాపారావు, తన్నీరు శోభారాణి, షేకీన, కన్నం ప్రసన్న కృష్ణ ఉన్నారు.



## పార్కులు అభివృద్ధి చేయాలని సుడా ఛైర్మన్‌కు టీఎన్జీవో వినతి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దానవాయిగూడెం, ఎదులాపురం, వెలుగుమట్ల, కైకొండాయిగూడెం టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ స్థలాల్లో గ్రీన్ బెల్ట్ కు కేటాయించిన స్థలంలో పార్కులను అభివృద్ధి చేయాలని కోరుతూ టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ఆధ్వర్యంలో బుధవారం సూడా ఛైర్మెన్ బచ్చు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మెన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే నిధులు కేటాయించి పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినారు. కృతజ్ఞతలు తెలియ చేసిన టీ ఎన్ జీ ఓ జిల్లా శాఖ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్రశేఖర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,కిరణ్ ,పుల్లయ్య ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,సెక్రెటరీ కట్టా నవీన్ ,రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి ,నేలకొండపల్లి యూనిట్ అధ్యక్షులు లవన్ ,కల్లూరు యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్న,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మల్లీశ్వరి మెడికల్ %డ% హెల్త్ ఫోరమ్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ,వై.శ్రీనివాసరావు, పురుషోత్త%శీ%రెడ్డి,హాస్పిటల్ ఫోరమ్ హబీబ్ ,ఫిరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీషర్ట్‌లు ఆవిష్కరించిన కలెక్టర్ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్




ఖమ్మం నగరంలో బుధవారం కొత్త కలెక్టరేట్ కార్యాలయంలో ఖమ్మం డిస్టిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ టీ షర్ట్ లను కలెక్టర్ గౌతమ్ ఆవిష్కరించారు. ఆ టీషర్ట మీద యూనియన్ పేరుతో పాటు వివాహానికి ముందు పరీక్ష చేయించుకుంటే తలసీమియా వ్యాధిని అరికట్టవచ్చు అనే ప్రింటును చూసి తలసేమియా వ్యాధి గురించి అవగాహన కల్పిస్తున్న ల్యాబ్ యూనియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్టిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్ , వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, క్రాంతి కుమార్, నవీన్, లవ్ కుమార్, సాయి పాల్గొన్నారు .

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల దరఖాస్తు గడువు పెంచాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల దరఖాస్తు గడువు పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం యస్ సి అభివృద్ధి శాఖ డి డి ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయలలో కుల,ఆదాయ,నివాస ధ్రువీకరణ పత్రాలు పెండింగ్ లో ఉండటం వల్లన దరఖాస్తు గడువు పెంచాలి అని కోరడం జరిగింది. అదేవిధంగా సీట్లు కూడా పెంచాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు లు పాల్గొన్నారు.



## పంచాయితీ సిబ్బంది వేతనాలు పెంచాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త అఖిలపక్ష సమ్మెకి పిలుపు
- ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్ సంఘీభావం

రఘునాథపాలెం, కెరటం న్యూస్

జులై 12 రఘునాథపాలెం మండలం కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శులుగా ప్రకటించి శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ భీమా కల్పించాలని ఉద్యోగంలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని విన్నపం శ్రమకు గౌరవం లేని పని చేస్తున్న పారిశుధ్య కార్మిక సిబ్బందికి గౌరవ వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి తక్షణమే వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మెలో పాల్గొన్న ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త అఖిలపక్ష సమ్మెకు పిలుపునివ్వగా అందులో



భాగంగా రఘునాథ పాలెం మండల గ్రామ పంచాయితీల సిబ్బంది సమ్మెను చేపట్టగా అట్టి సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ విచ్చేసి గ్రామ పంచాయితీ సిబ్బంది డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర సర్కారు వెంటనే నెర వేర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భముగా మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది యొక్క వేతనాలు పెంచాలని కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా ప్రకటించాలని వారి ఉద్యోగానికి శాశ్వత పరిష్కారం చూపి వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే శ్రమకు గౌరవం లేని పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం కల్పించాలని ప్రతి నెల జీతాలు సమయానికి అందించాలని కోరారు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రమదరీత్యా మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అలాగే ఉద్యోగ భీమా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ప్రతి గ్రామంలో వ్యర్థాలను తొలగించి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా నిలబడి వారిని ప్రభుత్వ సేవకులుగా గుర్తించి ప్రభుత్వమే జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రబ్బానీ,8 వ డివిజన్ కార్పొరేటర్ లాకావట్ సైదులు, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ, మారం కరుణాకర్ రెడ్డి, ఏలూరి రవికుమార్, కోటపాడు సర్పంచ్ బాతుల రమణ, సుధాకర్ యాదవ్, జొనబాయిన పాపాయ్య తది తరులు పాల్గొన్నారు

**ఇర్లపూడి గ్రామ సర్పంచ్ దేవ్ సింగ్ సంఘీభావం..:** రఘునాథపాలెం మండల కేంద్రం 7వ రోజు గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె చేస్తున్న శిబిరం వద్ద ఈ ర్లపుడి సర్పంచ్ దేవ్ సింగ్ సంఘీభావం తెలియజేస్తూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెలో కూర్చున్న సిబ్బందికి ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లెపల్లి కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, జేసీసీ నాయకులు పిట్టల మల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రాము, లింగయ్య, బాబురావు, బద్రు, రాందాస్, మంగీలాల్, రాజగోపాల్, వీరన్న,రేణుక,విజయలక్ష్మి,కళావతి తదితరులు పాల్గొన్నారు.





## మానుకొండ శ్రీధర్ కుటుంబానికి

# పలువురి పరామర్శ

### పొంగులేటి పరామర్శ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఖమ్మం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ చిన్నకుమారుడు మానుకొండ శ్రీధర్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతిచెందగా కుటుంబాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధ వారం పరామర్శించారు. మృతుని ఫొటోకు పూలు వేసి నివాళ్లర్పించారు. చిన్న వయస్సు లోనే గుండె పోటు రావడం బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా పలు ప్ర యివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర నాయకు రాలు మద్దినేని బేబి స్వర్ణకు మారి, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర తదితరులున్నారు.

**పరామర్శించిన కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ గారి చిన్న కుమారుడు శ్రీధర్ (32) మొన్న గుండె పోటుతో స్వర్గీయులైనారు. కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి గారు, బాలపేటలో వారి నివాసానికి వచ్చి, చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమములో రాధా కిషోర్ గారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి గారు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా // మద్ది శ్రీనివాస్ రెడ్డి, పోటు లెనిన్, పగడాల మంజుల, ఉమా మహేశ్వర గుప్త, హరినాద్ నాయక్, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం అదనపు బోస్, రమణ మూర్తి, రిటైర్డ్ బాల కిషన్ గార్లను ఈ సందర్భంగా మద్ది మర్యాదపూర్వకముగా కలుసుకున్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

### పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మూడు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంజరిగింది. ఈధర్నాను ఉద్దేశించి సిఐటియు ఖమ్మంజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో రూ. 2,000/-లు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ నేటికీ చెల్లించలేదని అప్పటి నుండి నేటి వరకు ఎరియర్స్ సహా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అందుకు బడ్జెట్ కేటాయించాలి. పెండింగ్లో బిల్లులను తక్షణం ఇవ్వాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 2000 పెంచుతున్నట్లు ప్రకటించారు. జీఓ ఇవ్వడానికి తీవ్రమైన జాప్యం చేసింది. ఈ స్థితిలో సిఐటియు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 2000/పెంచుతున్నట్లు ప్రకటించారు. ఓ ఇవ్వడానికి తీవ్రమైన జాప్యం చేసింది. ఈ స్థితిలో సిఐటియు యూనియన్ ఏడాది కాలంగా పోరాడిన ఫలితంగా 2023 ఫిబ్రవరి 3న జీ.వో.ఎమ్.ఎస్.నెం:8 విడుదల చేసింది. అయితే ఆ జీ.ఓ.లో ఎప్పటినుండి పెంచిన వేతనాలు అమలు చేస్తారనేది నిర్థిష్టంగా లేదని అందుకే 2022 మార్చి 15 నుండి ఎరియర్స్తో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు కేటాయింపులే తక్కువ. ప్రతీ సంవత్సరం బడ్జెట్ పెంచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నాయి. ఇచ్చేదే చాలా తక్కువ. అవి కూడా నెలల తరబడి పెండింగ్. దీనితో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తున్నారు. పైగా 3 కోడి గుడ్లు పెట్టలేదన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారని. మరో ప్రక్క గుడ్డు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థలపై వల్లమాలిన ప్రేమ చూపిస్తూ రంగారెడ్డి జిల్లాలో శేరిలింగంపల్లి, గండిపేట, మొయినాబాద్, రాజేంద్రనగర్ మండలాల్లో 190 పాఠశాలలను అక్షయ పాత్రకు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రమంతా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అమలైతే కార్మికులు రోడ్ల మీద పడే అవకాశం ఉందని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మధ్యాహ్నం భోజన కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు పి.రమ్య, సిహెచ్. విఠల్, శీలం నరసింహారావు యూనియన్ జిల్లా నాయకులు పద్మ, రాణి, బాలా నాగమ్మ, నాగలక్ష్మి, ఎస్.కె చాంద్బి, సుగుణమ్మ, నాగమ్మ, మాధవి, సిఐటియు మండల నాయకులు ఏర్పుల రాములు, మురళి, వీరన్న, వీరబాబు, సంజీవరావు, రామారావు పాల్గొన్నారు.







## ఇరిగేషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో 99 మంది

# టీఎన్జీవో న్యూ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో బుధవారం ఇరిగేషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు బాబా ,నరేష్ ల అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎన్ఎస్పీ ఉద్యోగులు 99 మంది సభ్యత్వాలను పొందారు. ఈ సందర్భంగా షేక్.అప్జల్ హసన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కల లక్ష్యంగా టీఎన్జీవో సంఘం పని చేస్తోందన్నారు.పాత సొసైటీ అధ్యక్షులు ఉద్యోగులను ఇంకా మభ్యపెడుతూ అభూతకల్పనలు కల్పిస్తూ ఉద్యోగులను వంచన చేస్తున్నారని ఆరోపించారు.సొసైటీ స్థలం పేరుతో ఆర్థికంగా నిలదొక్కుని ఉద్యోగులపై పెత్తనం చేలాయించడాన్ని మీరు అర్థం చేసుకోవాలని సూచించారు.అన్ని కేసులకు ఆయా కోర్టుల నుంచి స్టే తీసుకుంటూ పబ్బం గడుపుతున్నట్లు విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగులకు 103 ఎకరాలను ఇంటి స్థలానికి ఇచ్చింది. 2005 వ ఏడాదిలో ఎకరం భూమిని రూ.40 వేలకు ఇచ్చిందన్నారు.1686 మంది సభ్యులకు 177 గజాల చొప్పున స్థలం ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు.గతంలో జరిగిన అవినీతి దృశ్య సభ్యులకు ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసి 2 సంవత్సరాలలోనే పాత సొసైటీని రద్దు చేయమని క్లియర్ గా జీవోలో 244 లో ప్రభుత్వం పేర్కొంది. రెవిన్యూ ఉద్యోగులకు కేటాయించిన 104 సర్వే నెంబర్ లో రెవెన్యూ అసోసియేషన్ ఉద్యోగుల స్థలంలో గుళ్ల అభివృద్ధి పేరుతో నిర్మాణం చేపట్టి అక్రమ దందా చేసినట్లు అప్జల్ హసన్ విమర్శించారు.పాత సొసైటీలో ఎకరం రూ.40 వేలకు ప్రభుత్వ రేటు తో కొనుగోలు చేసి, ఒక్కొక్క సభ్యుని వద్ద నుంచి రూ.3 లక్షలు తీసుకుని వారిని మోసం చేసినట్లు ఆరోపించారు.టీఎన్జీవో అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏఒక్క ఉద్యోగి వద్ద నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టించలేదన్నారు.ప్రతి ఉద్యోగి సంక్షేమం కోసం టీఎన్జీవో బాధ్యతాయుతంగా పనిచేస్తోందని అన్నారు.ఏది మంచో,ఏది చెడో అర్థం చేసుకోవాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్రశేఖర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. జిల్లా కోశాధికారి భాగం.పవన్ కుమార్ మజీద్,కిరణ్ ,పుల్లయ్య ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,సెక్రెటరీ కట్టా నవీన్ ,రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి ,నేలకొండపల్లి యూనిట్ అధ్యక్షులు లవన్ ,కల్లూరు యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్న,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మల్లీశ్వరి మెడికల్ హెల్త్ ఫోరమ్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ,వై.శ్రీనివాసరావు, పురుషోత్తంరెడ్డి,హాస్పిటల్ ఫోరమ్ హబీబ్ ,ఫిరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.